క్లుప్తంగా

మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ఆదోని టౌన్: రాబోయే రెండు రోజుల్లో భారీగా వర్షాలు వచ్చే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ సూచించడంతో ఆదోని మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.కృష్ణ ఆదివారం తెలిపారు. వరద సంబంధిత సేవలకై 89777 66403 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా ప్రమాదం సంభవించినా, వరదలు ముంచెత్తినా వెంటనే పై నంబర్‌కు ఫోన్ చేస్తే అధికారులు అందుబాటులోకి వచ్చి సేవలు అందిస్తారని తెలిపారు.

అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి



గ్రామకంతం భూమిలో నిరసన తెలుపుతున్న సీఐటీయూ ఆటో యూనియన్, డీవైఎఫ్‌ఐ నాయకులు

ఆదోని రూరల్: మండలంలోని బల్లేకల్లు గ్రామంలో సర్వేనంబర్ 128లో గ్రామకంతం భూమి అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి, గ్రామకంతం భూమిని కాపాడాలని సీఐటీయూ ఆటో యూనియన్ మండల కార్యదర్శి వీరేష్, డీవైఎఫ్ఐ మండలాధ్యక్షుడు శ్రీకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారు వారు గ్రామకంతం భూమిలో నిలబడి నిరసన తెలియజేశారు. వారు మాట్లాడుతూ.. గ్రామ సర్పంచ్ లోకేష్ బల్లేకల్ గ్రామంలో గ్రామకంతం భూమి అక్రమ రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. రిజిస్ట్రేషన్ రద్దు చేసి భూమి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ, సీఐటీయూ నాయకులు నాగార్జున, ఉరుకుందు, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ కార్డుల పంపిణీ

కౌతాళం : ప్రభుత్వ రేషన్ షాపులలో నిత్యావసర సరుకుల పంపిణీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు కొత్తగా క్యూఆర్ కార్డులతో రేషన్ కార్డులను అందజేస్తున్నట్లు తహసీల్దార్ రజనీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం కౌతాళం మండలంలోని వివిధ గ్రామాల్లో క్యూఆర్ కోడ్‌లతో కూడిన రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అక్టోబర్ నెల నుంచి ఆ కార్డుల ద్వారా రేషన్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

కోసిగి: రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున సూచించారు. ఆదివారం సీఐ మంజునాథ్ ఆదేశాల మేరకు కోసిగి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో, శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ ప్రాంగణాలలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపడం, అతివేగంగా వెళ్లడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. కుటుంబాలు ఆలోచించి జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

ఎమ్మిగనూరురూరల్: పట్టణంలోని మంత్రాలయం రోడ్డులో ఈ నెల 18న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ శివ(21) అనే యువకుడు చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు. నందవరం మండలం ముగతి గ్రామానికి చెందిన నాగరాజు, దస్తగిరమ్మల కుమారుడు శివ(21) సివిల్ సప్లై గోడౌన్‌లో హమాలిగా పని చేస్తున్నాడు. ఈ నెల 18న గోడౌన్ దగ్గర నుంచి బైక్‌పై ఎమ్మిగనూరుకు వస్తుండగా.. మంత్రాలయం వైపు బైక్‌పై వెళ్తున్న యువకుడు ఎదురెదురుగా ఢీ కొనటంతో శివకు గాయాలు అయ్యాయి. ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి పరిస్థితి విషమంగా మారటంతో కోలుకోలేక మృతి చెందాడు. కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

కోలుకోలేక వ్యక్తి ..

ఆదోని అర్బన్: ఈనెల 25వ తేదీన ఆర్ట్స్ కళాశాల రోడ్డులో ఆటో ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలైన పట్టణంలోని టెలికాం కాలనీకి చెందిన మహబూబ్‌బాషా(51) చికిత్స పొందుతూ కోలుకోలేక శనివారం రాత్రి మృతి చెందినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు సంతానం. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

పెద్దవాగుపై బ్రిడ్జి నిర్మించాలి

మంత్రాలయం రూరల్: నియోజకవర్గ పరిధిలోని మాలపల్లి– కంబలదిన్నె గ్రామాల మధ్య పెద్దవాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆనంద్‌బాబు డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని మాలపల్లి పెద్దవాగును సీపీఎం నాయకులు పరిశీలించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వానలకు పెద్దవాగు పోంగి పొర్లడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు.

గొర్రెల కాపరులను ఆదుకోండి

కోసిగి: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గొర్రెలు మృతి చెందాయని, గొర్రెల కాపరులకు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని గొర్రెల సహకార సంఘం జిల్లా డైరెక్టర్ రాముడు, మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌతాళంలో 45, కోసిగిలో 15, జాలవాడిలో 10 గొర్రెలు మృతి చెందాయన్నారు. ఒక్కో గొర్రెకు రూ.10వేలు చొప్పున పరిహారం చెల్లించాలన్నారు.

రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు నాశనం

- ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి
- వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు శ్రీరామ రక్ష డిజిటల్ బుక్
- ప్రతి కార్యకర్త రిజిస్టర్ చేసుకోవాలి



ఆదోనిలో వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయ ఆవరణలో డిజిటల్ బుక్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, పార్టీ నాయకులు

ఆదోని టౌన్: రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్‌తోపాటు అన్ని వ్యవస్థలు కూటమి ప్రభుత్వం వల్ల నాశనమైపోయాయని ఆదోని వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయం ఎదుట డిజిటల్ బుక్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు డిజిటల్ బుక్ శ్రీరామ రక్ష అని, ప్రతిఒక్క కార్యకర్త డిజిటల్ బుక్‌లో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో చిన్నపిల్లలపైన అత్యాచారాలు పెరిగాయన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై కేసులు, వైఎస్సార్‌సీపీ పార్టీ శ్రేణులపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. పరిపాలన అంతా గాడి తప్పి పోయిందన్నారు. సీఎం చంద్రబాబుకు పాలించే అర్హత కోల్పోయారన్నారు. ఆయన వియ్యంకుడు ఎమ్మెల్యే బాలకృష్ణ పూటుగా మద్యం సేవించి అసెంబ్లీలో అసభ్యకరమైన పదాలు వాడుతూ, ఒక మాజీ ముఖ్యమంత్రిని సైకో గాడు అనడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. గతంలో బాలకృష్ణ నివాసంలో ఒక సంఘటన జరిగితే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బాలకృష్ణకు సాయం చేస్తే వారి కుటుంబంపై ఇలా విషం గక్కడం ఏమిటని ప్రశ్నించారు. ఓ కేసులో తప్పించుకునేందుకు ఎమ్మెల్యే బాలకృష్ణ ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రిలో ఒక సర్టిఫికెట్ తీసుకురావడం జరిగిందని, ఒక మెటల్‌గా ఉన్న వ్యక్తి అసెంబ్లీలో ఉండకూడదన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఆదోని పట్టణాధ్యక్షుడుబి.దేవా,రాష్ట్ర కార్యదర్శి మహేందర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి తాయన్న, గంగాధర్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ ఇంద్రనగర్ నారాయణ, ఉచ్చీరప్ప, బాబా, మున్సిపల్ చైర్‌పర్సన్ లోకేశ్వరి, ఫయాజ్, రామలింగేశ్వరయాదవ్, ఇంతియాజ్, హాజీబాషా, రాజేశ్వర్ రెడ్డి, అడ్వకేట్ నాగరాజు, భాస్కర్, చిన్నవీరప్ప, రామకృష్ణ, గంగాధర్, ఈరన్న, ఇర్ఫాన్‌బాషా, వెంకటేశ్వర్‌రెడ్డి, ఇక్బాల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాయమైన మహిళల జాడ ఎక్కడ?

డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ రాష్ట్రంలో 30 వేల మంది మహిళలు మాయమైపోయారని చెప్పారని, మరి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నరైనా ఆ మహిళల జాడ ఏమైందని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రశ్నించారు. కూటమి నేతలు ప్రజలను మభ్యపెట్టేందుకు వైఎస్సార్‌సీపీ పార్టీపై, పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై బురదజల్లే ప్రకటనలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని దుయ్యబట్టారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను వేధిస్తే వదిలిపెట్టబోమని హెచ్చరించారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

కార్యకర్తలకు అండగా వైఎస్సార్‌సీపీ



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి

నందవరం : కార్యకర్తలకు అండగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భరోసా ఉంటుందని, ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని మాచాపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు దానం నూతన గృహాన్ని ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ..కార్యకర్తలు అధైర్యపడొద్దని అండగా ఉంటామని భరోసా కల్పించారు. గ్రామాల్లో సమస్యలుంటే ధైర్యంగా పోరాడి పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగపు అధికార ప్రతినిధి గద్దం నారాయణరెడ్డి,ప్రచార విభాగపు అధ్యక్షుడు చాంద్‌బాషా, మండల ఉపాధ్యక్షుడుకోటేశ్వరావు,వెంకటరెడ్డి,దారాల శ్రీను, ప్రదీప్‌రెడ్డి,సత్యన్న, గాలెన్న తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో రైతన్న కుదేలు



ఐరన్‌బండలో నీట మునిగిన పత్తి పంటను పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ బుట్టా రేణుక

గోనెగండ్ల: కూటమి ప్రభుత్వ పాలనలో రైతన్న కుదేలయ్యారని వైఎస్సార్‌సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ బుట్టా రేణుక అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతుంటే, మరోపక్క ప్రకృతి వైపరీత్యం వలన పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోతున్న ప్రభుత్వం రైతులను ఆదుకోవడం లేదని విమర్శించారు. ఆదివారం పార్టీ మండల నాయకులతో కలిసి మండలంలోని గంజిహళ్లి, ఐరన్‌బండ, ఎన్నెకండ్ల గ్రామాల్లో నీట మునిగిన పత్తి, మిరప, వరి తదితర పంటలను ఆమె పరిశీలించారు. పత్తి, మిరప పంటకు ఎకరాకు పెట్టుబడి ఖర్చు ఎంత వస్తుందని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయారని, నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అధిక వర్షాలు కురవడంతో నది పరివాహక ప్రాంతాల్లో సాగుచేసిన పంటలన్నీ నీట మునిగిపోయాయన్నారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం చెల్లించి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఖరీఫ్ సీజన్ ఆరంభలోనే పెట్టుబడి సాయం కింద ప్రతి రైతుకు రైతు భరోసా నగదును రైతు ఖాతాలో జమచేశారని, పంటలు నష్టపోయిన రైతులకు పంటల బీమా అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బుట్టా శివనీలకంఠ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కేవీ కృష్ణారెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి అలువాల ప్రమోద్ కుమార్ రెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యదర్శి కాశిరెడ్డి, యువజన విభాగం కార్యదర్శి ఇమ్రాన్, పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు జహంగీర్, నజీర్ అహమ్మద్, బసిరెడ్డి, పార్టీ నాయకులు తోలు రాముడు, ఉపేంద్ర, నరసన్న, వీరారెడ్డి, పాండురంగుడు, గంగాధర్, ఈశ్వర్ రెడ్డి, బందెనవాజ్, మల్లేష్, గంజిలయ్య, వెంకటేష్, బడేసాబ్, తిక్కయ్య, కోదండ, నాగరాజు, గజేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్

- వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుట్టారేణుక, రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి
- డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ఆవిష్కరించిన పార్టీ శ్రేణులు



ఎమ్మిగనూరులో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ఆవిష్కరిస్తున్న బుట్టా రేణుక, ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ శ్రేణులు

ఎమ్మిగనూరుటౌన్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16నెలల నుంచి రెడ్‌బుక్ పేరిట అన్ని ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేస్తూ అక్రమ కేసులు పెడుతున్నారని, వారికి అండగా వైఎస్సార్‌సీపీ డిజిటల్ బుక్‌ను పార్టీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందుబాటులో తెచ్చారని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుట్టా రేణుక, రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులపై జరుగుతున్న దాడులకు అడ్డుకట్ట వేసేందుకు రూపొందించిన డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయం ఆవరణలో పార్టీ నాయకులు బుట్టా శివనీలకంఠ, లక్ష్మీకాంతరెడ్డి, కేఆర్.మురహరిరెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు.

వైఎస్సార్‌సీపీ నాయకులపై దాడులు అమానుషం

కూటమి ప్రభుత్వం తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా యాక్టివిస్టులపై అమానుషంగా దాడులు చేస్తున్నారని బుట్టా రేణుక, జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అక్రమ కేసులను బనాయిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఇలాంటి దాడులు, అక్రమ కేసులు పెడుతున్న వారి వివరాలను బాధితులు డిజిటల్ బుక్‌లో నమోదు చేసేందుకు క్యూఆర్ కోడ్‌స్కాన్ చేసి అందులో నమోదు చేయాల్సి వుంటుందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత చట్టపరంగా వారిపై చర్యలు తీసుకునే కార్యక్రమం వుంటుందని తెలిపారు. అందువలన పార్టీ శ్రేణులు ఎవరూ కూటమి నాయకులు, ఆ ప్రభుత్వ అక్రమ చర్యలకు భయపడాల్సిన పని లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కేశన్న, పట్టణ, మండల పార్టీ కన్వీనర్లు కామర్తి నాగేషప్ప, బీఆర్ బసిరెడ్డి, శివప్పగౌడ్, కేవీ కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహమ్మద్, సీనియర్ నాయకులు భీమిరెడ్డి, రియాజ్ అహమ్మద్, విరూపాక్షిరెడ్డి, సునీల్‌కుమార్, రామకోటి రెడ్డి, మన్సూర్, తిరుమల్‌రెడ్డి, బోయబజారి, ప్రమోద్ కుమార్‌రెడ్డి, మాచాని వెంకటేష్, యూకే రాజశేఖర్, లక్ష్మన్న, భాస్కర్‌రెడ్డి, ఖాశింబేగ్, కోటకొండ నరసింహులు, బజారిరెడ్డి, విశ్వనాథ్ రమేష్, భాస్కర్, కాశీవిశ్వనాథ్‌రెడ్డి, వినయ్‌రెడ్డి, పాలశ్రీనివాసరెడ్డి, విశ్వనాథ్, అల్తాఫ్, బోయరాజు, చేనేత మల్లికార్జున, మధుబాబు, బంగిశ్రీరాం, లతారెడ్డి, రంగస్వామి, ఇబ్రహీం, జెడ్పీటీసీలు నిఖిల్‌చక్రవర్తి, గిడ్డయ్య, కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచ్‌లు, వార్డు ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

అసెంబ్లీలో విచక్షణ కోల్పోయి మాట్లాడటం తగదు

మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్ల అసెంబ్లీలో సభామర్యాదలను పాటించకుండా శాసనసభ్యుడు, సినీనటుడు బాలకృష్ణ విచక్షణ కోల్పోయి మాట్లాడటం తగదని బుట్టారేణుక అన్నారు. ఆదివారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. శాసన సభలో ప్రజా సమస్యలను ప్రస్తావించి వాటి కోసం ప్రయత్నించాలే కానీ, సభామర్యాద పాటించకుండా సీఎం హోదాలో ఐదేళ్ల పాటు సువర్ణ పాలన అందించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కించపరిచే విధంగా మాట్లాడటం పద్ధతికాదన్నారు. ప్రజాప్రతినిధిగా ఎలా మాట్లాడాలన్నది తెలియదా అని ప్రశ్నించారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని, కోట్లాది మంది ప్రజలు శాసనసభ సమావేశాలని వీక్షిస్తుంటారని, తాము ఎన్నుకున్న ఎమ్మెల్యేనా ఇలా మాట్లాడేది అని వారు ఛీదరించుకుంటారని హితవు పలికారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠ, కేఆర్ మురహరిరెడ్డి, కనకవీడు లక్ష్మీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● బహురూపాల్లో అమ్మవార్లు




శాకంబరి అలంకారంలో ఎంఎం కాలనీ పరమేశ్వరిదేవి



డ్రై ఫ్రూట్స్ అలంకారంలో శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి



మహాలక్ష్మి అలంకారంలో ఫారెస్ట్ లైన్ అంబాభవాని



వెన్న అలంకరణలో దర్శనమిస్తున్న శ్రీ పేట వీరభద్రస్వామి



కందుకూరులో మహాచండీ అలంకరణలో శాంభవి దేవి



ఎమ్మిగనూరు వీవర్స్ కాలనీ మైదానంలో రాజరాజేశ్వరిగా..



ఎమ్మిగనూరు కన్యకాపరమేశ్వరి ఆలయంలో మీనాక్షిదేవిగా..



గురజాలలో అన్నపూర్ణదేవి అలంకారణలో పార్వతీ దేవి



సోమలగూడూరులో శాకంబరి దేవి అలంకరణలో పెద్దమ్మ

ఆదోని అర్బన్: ఆదోని పట్టణంలో శరన్నవ రాత్రోత్సవాల్లో భాగంగా ఏడోరోజు ఆదివారం అమ్మవార్లు వివిధ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మహాలక్ష్మి అలంకారంలో ఫారెస్ట్‌లైన్ అంబాభవానీమాత, వేరుశనగ విత్తనాలు, రాజ్మా విత్తనాల అలంకారంలో ఆదోని ఇలవేల్పు శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ, డ్రైఫ్రూట్స్ అలంకారంలో నగరేశ్వరస్వామి ఆలయంలో వెలిసిన శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరిదేవి, వెన్న అలంకరణలో శ్రీ పేటవీరభద్రస్వామి, శాకంబరి అలంకారంలో ఎంఎం కాలనీలోని శ్రీ మాతా పరమేశ్వరిదేవి, మున్సిపల్ క్రీడా మైదానంలో దుర్గామాత హోమం చేపట్టారు.
కోసిగి: కందుకూరు గ్రామంలో వెలసిన శాంభవి దేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజున అమ్మవారు మహాచండీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు.
ఎమ్మిగనూరుటౌన్: పట్టణంలోని వీవర్స్ కాలనీ మైదానంలో వివేకానంద సంస్థ సభ్యులు ఏర్పాటు చేసిన మండపంలో రాజరాజేశ్వరి రూపంలో, కన్యకాపరమేశ్వరి ఆలయంలో మీనాక్షి దేవి అలంకారంలో, గోనెగండ్ల రోడ్డులోని అంబాభావని ఆలయంలో శాకాంబరి మాతగా దర్శనమిచ్చారు.
నందవరం : పవిత్ర పుణ్యక్షేత్రం గురజాల రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో పార్వతీ దేవి భక్తులు అన్నపూర్ణ దేవిగా అలంకరించారు. అలాగే సోమలగూడూరు గ్రామంలో పురోహితులు శ్రీధర్ స్వామి నేతృత్వంలో భక్తులు పెద్దమ్మ దేవికి శాకాంబరిగా అలంకరించి విశిష్ట పూజలు గావించారు. పిండి వంటలు నైవేద్యాంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

పోటెత్తిన తుంగభద్ర



నాగలదిన్నె బ్రిడ్జి వద్ద నది ఉధృతి

నందవరం: అల్పపీడనంతో ఎగువన కురుస్తున్న వర్షాలకు తుంగభద్ర నదకి వరద నీరు భారీగా చేరుతోంది. ఆదివారం మండల పరిధిలోని నాగలదిన్నె బ్రిడ్జి వద్ద తుంగభద్ర నది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతాల్లో రెండు రోజులుగా భారీ వర్షాలు కురవడంతో వాగులు, వంకలు పొంది నదిలో కలవడంతో ఉధృతి పెరిగింది.

జీడీపీ గేట్ల మూసివేత



నీటితో కళకళలాడుతున్న ప్రాజెక్టు

గోనెగండ్ల : మండలంలోని గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి హంద్రీనదికి నీటి విడుదలను అధికారులు ఆదివారం ఉదయం నిలిపివేశారు. జీడీపీ ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరడంతో అధికారులు గత రెండు రోజుల నుంచి నీటిని హంద్రీనదికి విడుదల చేశారు. ఆదివారం ఉదయం ప్రాజెక్టు ఎగువ ప్రాంతం నుంచి వరద నీటి ప్రవాహం తగ్గడంతో క్రస్ట్ గేట్లను మూసి హంద్రీనదికి నీటి విడుదలను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం జీడీపీలో 4.1 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రస్తుతం ప్రాజెక్టు నిండుకుండలా మారింది. ప్రాజెక్టుకు 4.5 టీఎంసీల నీటిని నిల్వ చేసే సామర్థ్యం ఉంది. ఎగువ ప్రాంతం నుంచి వచ్చే నీటిని ఎప్పటికప్పుడు దిగువకు విడుదల చేస్తామని జీడీపీ అధికారులు తెలిపారు.

వరద బాధితులకు అన్నదానం

ఆదోని అర్బన్: ప్రముఖ పారిశ్రామికవేత్త, బీజేపీ నేత విట్టా రమేష్ తన జన్మదిన వేడుకల సందర్భంగా ఆదివారం పట్టణంలోని వరద బాధితులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

నేడు కౌన్సిల్ సమావేశం

ఎమ్మిగనూరుటౌన్: స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో సోమవారం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కేఎస్ రఘు ఆదివారం తెలిపారు. సమావేశానికి కౌన్సిల్ సభ్యులు హాజరు కావాలని కోరారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

ఆదోని అర్బన్: పట్టణంలోని నిరుపేదలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. లయన్ జితేంద్ర, లయన్ లలిత ఆధ్వర్యంలో వారి తల్లి శ్రీమతి పార్వతమ్మ వర్ధంతి సందర్భంగా నిరుపేదలకు బియ్యం, కందిబేడలు, వంటనూనె తదితర నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా చైర్మన్లు డాక్టర్ గోపీనాథ్, ప్రసాదరావు, అధ్యక్ష కార్యదర్శులు ధర్మారెడ్డి, శ్రీనాథ్‌గుప్తా, విశిష్ట సభ్యులు ఓంప్రకాష్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

విశ్వకవి గుర్రం జాషువా



గుర్రంజాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, ఉపాధ్యాయులు

ఎమ్మిగనూరుటౌన్: పట్టణంలో దళిత రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం విశ్వకవి గుర్రంజాషువా జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి అధ్యాపకులు, ఉపాధ్యాయులు, రచయితలు పూలమాల వేసి నివాళులర్పించారు. రచయితల సంఘ అధ్యక్షుడు కదిరికోట ఆదెన్న, ఉపాధ్యక్షుడు ఆరెకంటి భాస్కర్, కాంట్రాక్ట్ అధ్యాపక సంఘ జిల్లా అధ్యక్షుడు రంగస్వామి, ఉపాధ్యాయులు మాదన్న జాషువా రచించిన రచనల గురించి వివరించారు. కార్యక్రమంలో అధ్యాపక, ఉపాధ్యాయ సంఘ నాయకులు మద్దిలేటి, మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

గుర్రం జాషువా జయంతి

కోసిగి: మండల కేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో గుర్రం జాషువా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ ఆనంద్‌బాబు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిధ సంఘాల నాయకులు రామకోటి హనుమంతు, కరుణాకర్, సుమల ఆంథోని, రాముడు తదితరులు పాల్గొన్నారు.
మంత్రాలయం రూరల్ : మండల కేంద్రం మంత్రాలయంలో గుర్రం జాషువా 131వ జయంతి వేడుకలు కేవీపీఎస్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కేవీపీఎస్ మండల కార్యదర్శి అంజి నేతృత్వంలో నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు జయరాజు, అనిల్, చిట్టిబాబు, ప్రాణేష్, భీమన్న, జెమ్స్ పాల్గొన్నారు.

నవతరానికి స్ఫూర్తి భగత్‌సింగ్



కేక్ కట్ చేస్తున్న ఏఐఎస్ఎఫ్, సీపీఐ నాయకులు

ఆదోని రూరల్: నవతరానికి స్ఫూర్తి ప్రదాత భగత్ సింగ్ అని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. షాబీర్‌బాషా, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. సుదర్శన్, ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శులు దస్తగిరి, అంజిత్ అన్నారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక తిమ్మారెడ్డి బస్టాండులో సర్కిల్‌లో భగత్ సింగ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి వీరేష్, రైతు సంఘం నాయకులు బసాపురం గోపాల్, నాయకులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలను కాపాడుకుందాం

ఆదోని సెంట్రల్: మెడికల్ కళాశాలలు ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకుందామని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి శశిధర్ పిలుపునిచ్చారు. ఆదివారం భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సంజయ్ గౌస్, నాగరాజు, ఉత్తేజ్, భరత్ రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.
ఎమ్మిగనూరుటౌన్: పట్టణంలో పలు విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక సీపీఐ కార్యాలయ ఆవరణలో ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ కార్యదర్శి రంగన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజయేంద్ర, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజీవ్, డీవైఎఫ్ఐ కార్యాలయ ఆవరణలో ఆసంఘ జిల్లా మాజీ అధ్యక్షుడు సురేష్ భగత్‌సింగ్ చిత్రపటానికి వేర్వేరుగా పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా సుందరయ్య భవన్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రంగప్ప, ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్‌లు భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు.
మంత్రాలయం రూరల్ : మండల కేంద్రంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక రాఘవేంద్ర స్వామి సర్కిల్ భగత్ సింగ్ చిత్ర పటానికి ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శి మురళి, రాజులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. నాయకులు విజయ్, సాలేమ్, ధనుష్, సందీప్, అజయ్ పాల్గొన్నారు.
ఆదోని అర్బన్: పట్టణంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలను బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో నిర్వహించారు. యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అంజయ్‌కుమార్, బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ నాగరాజుగౌడ్, మండలాధ్యక్షులు బోయ మహాదేవి, తోవి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.